# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 5 జులై 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## అభివృద్ధిపై మంత్రుల సమీక్ష సమావేశం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 04 (నినాదం న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి, ఐఆర్ఆర్ భూసేకరణ, ఓఆర్ఆర్ అలైన్ మెంట్, వరంగల్ మాస్టర్ ప్లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, కూడా మాస్టర్ ప్లాన్, కాళోజీ కళాక్షేత్రం, జిడబ్ల్యుఎంసి పరిధిలో రిటైనింగ్ వాల్ ల నిర్మాణం, వరద నివారణ చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణం, కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు తదితర అంశాల పై సెక్రటేరియట్‌లో వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమీక్ష సమావేశం. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్సీలు, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి పూర్తయిన ప్రజల పక్షాన పోరాడాలి







## ఎంపీపీ జడ్పిటిసిలను సన్మానించిన మంత్రి పొన్నం
## రిజర్వేషన్ల ప్రక్రియ పై కోర్టు నిబంధనలు

**భీమదేవరపల్లి జూలై 4 (నినాదం న్యూస్) :** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం. ముఖ్య అతిథిగా హాజరైన రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ..ఎంపిపి జక్కుల అనిత ,వైస్ ఎంపిపి, జడ్పీటిసి వంగ రవీందర్, ఎంపిటిసి లను ఘనంగా సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. వన మహోత్సవంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు..మండల ప్రజా పరిషత్ సభ్యుల బాధ్యతలను 5 సంవత్సరాల కాల పరిమితి పూర్తి చేసుకున్న వారికి అభినందనలు,శుభాకాంక్షలు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో గెలవడానికి పార్టీల పరంగా ఎన్నికలు జరుగుతాయి..గెలిచిన తరువాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం ప్రజా సమస్యలు పరిష్కరించాలి..పదవి పూర్తైన ప్రజల పక్షాన పోరాటం చేయాలి.. అప్పుడు మిమ్మల్ని ప్రజలు గుర్తిస్తారు.. సర్పంచ్ ,ఎంపిటిసి,జడ్పీటిసిలు లేరు.. రిజర్వేషన్ల ప్రక్రియ పై కోర్టు నిబంధనలు ఉన్నాయి.. వాటిని అధిగమించి ఎన్నికలు జరుపుతాం..మీ గ్రామాల్లో ఏ సమస్య అన్న శాసన సభ్యులుగా నా దృష్టికి తీసుకురండి..హుస్నాబాద్ నియోజకవర్గం లో వైఎస్ఆర్ పాదయాత్ర చేసినప్పుడు ఇది మెట్ట భూమి నా గుండె వరద కాలువల అని కొట్టుకుంటుంది అన్నారు.2009 లో ఉద్యమ తీవ్రత తెలుసు.. పార్లమెంట్‌లో తెలంగాణ కోసం కోట్లడినం రాష్ట్ర విభజన తరువాత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కుర్చీ వేసుకొని కడతా అని చెప్పి కాలువలు ఇంకా పూర్తి చేయలేదు. మీ అందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యాను.. గౌరవెల్లి ప్రాజెక్ట్ పై అనేక సమీక్షలు జరుపుతున్న.. తెలంగాణ ప్రభుత్వం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవెల్లి కి అత్యంత ప్రాధాన్యత లిస్ట్‌లో పెట్టారు. కాలువల సర్వేకు సహకరించాలి..నా దీక్ష, నా లక్ష్యం గౌరవెల్లి ,దేవాదుల ద్వారా ప్రతి ఎకరాకు నీళ్ళు తేవడమే నా తక్షణ లక్ష్యం..గ్రామాల వారీగా సోర్స్,మనకి ఎంత అవసరం ఇంకా ఎన్ని కావాలని పరిష్కారం చేశాం.ఏ ఊరు లో ఎన్ని ఎకరాలకు నిరు అవసరం ,చేపల చెరువులు ఎన్ని అని ప్రణాళిక తయారు చేశాం.. హుస్నాబాద్ లో జాబ్ మేళా పెట్టాం.. 8000 మంది వచ్చారు.. 5 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. నేను విద్యార్థి నాయకుడిని విద్యా,వైద్యంపై ప్రాధాన్యత కల్పిస్తున్నాం..హుస్నాబాద్ నియోజకవర్గం అంటే గౌరవం పెంచుతా అనేక చేశాతెలంగాణ ఉద్య మం పార్లమెంట్ లో కొట్లడిన పొన్నం ప్రభాకర్ అనే పేజీలో ఉండేలా చేశాను..మా గురువు చొక్కారావు స్థానిక సంస్థల జడ్పీ చైర్మన్‌గా అయ్యారు..నేను ఎంపిగా ఉన్నప్పుడు ఏదైనా చర్చ జరిగితే యుద్ధం జరుగు తుందా కొట్లాడుకుంటున్నారా అనే విధంగా ఉండేది బయటకు వచ్చి కలిసి మాట్లాడుకునేది అదే ప్రజాస్వా మ్యం..మేము చెప్పేదే కాదు.మీరు చెప్పేది కూడా వింటాం అని మా ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్నాం. మీరంతా ప్రజా జీవితంలో ఉండాలని కొత్తకోట వీరభద్రస్వామి నీఆశిస్తున్న. .మీఅందరికీ మంచిజరగాలి. ప్రజల సమస్యల్లో స్పెషల్ ఆఫీసర్లు ,ఎమ్మార్వో ,ఎంపి డివో లు భాగస్వామ్యం కావాలి..సర్పంచ్ ,ఎంపీటీసీ ,జడ్పీటిసి లు లేరనే పేరు తేవద్దు స్థానికులతో సమన్వయం చేసుకోవాలి..

## స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన అధికారులు..

**లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు.**

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కోటాచలం.**



**కోదాడ,జూలై 4(నినాదం న్యూస్):** స్కానింగ్ సెంటర్లో నిర్వాహకులు ఎవరైనా లింగ నిర్ధారణ , అక్రమ అబార్షన్లు చేస్తే కఠినమైన చర్యలు, క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చల%శీ% హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లను ప్రత్యేక బృందాలతో తనిఖీ చేసి,నివేదిక సమర్పించను న్నట్లు ఆయన తెలిపారు. తనిఖీలో భాగంగా గురువారం కోదాడ పట్టణంలో సత్య నర్సింగ్ హోమ్, దేవి డయాగ్నస్టిక్స్,స్కానింగ్ సెంటర్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించినారు. నిర్వాహకులకు స్కానింగ్ సెంటర్ నిర్వహణపై అవగాహన కల్పించినట్లుగా తెలిపారు. ఈ పరిశీలనలో ప్రత్యేక బృందము డాక్టర్ పి వెంకటరమణ, విస్తరణ మరియు మీడియా అధికారి అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ఖమ్మం క్రాస్ రోడ్‌ను ఎన్టీఆర్ చౌరస్తాగా
# నామకరణం చేయాలి

**మంత్రి ఉత్తమ్ కు టిడిపి నాయకులు వినతి...**



**కోదాడ,జూలై 4(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు ను రింగ్ రోడ్డు గా మార్చేందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 50 లక్షలు మంజూరు చేయడం పట్ల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఖమ్మం క్రాస్ రోడ్డును ఎన్టీఆర్ చౌరస్తాగా నామకరణం చేసేలా చర్యలు తీసుకోవాలని, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి టిడిపి నాయకులు గురువారం సంతకలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు, సీనియర్ నాయకులు గుళ్లపల్లి సురేష్, మాజీ ఎంపీటీసీ ఉప్పగండ్ల సరోజ శ్రీనివాస్, చిమిర్యాల మాజీ సింగిల్ విండో చైర్మన్ కనగల నరసింహారావు, టిడిపి ముఖ్య నాయకులు ఉన్నారు.

# రైతు బంధు పథకం పై అభిప్రాయాల స్వీకరణ





**భీమదేవరపల్లి జూలై 4 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు సహకార గ్రామీణ పరపతి , మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ సంఘ ప్రధాన కార్యాలయంలో గురువారం సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన "రైతుబంధు పథకము పై సంఘ సభ్యుల అభిప్రాయాలు మరియు సలహాలు స్వీకరించుట" గురించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనైనది.సమావేశములో సభ్యుల అభిప్రాయాలు, సలహాలు తెలియజేసినారు. పదిఎకరాల వ్యవసాయ భూమి కలిగిన వారందరికి ఇట్టి పథకం వర్తింపజేయాలని, సాగులో ఉన్నంత వరకు మాత్రమే వర్తింపజేయాలని, రైతుబంధు పథకం పెట్టుబడి ఆధారితమయినం దున దీని ద్వారా చేకూరే లబ్ది ఉద్యోగులకి, ఇన్ కంటాక్స్ చెల్లింపుదారులకి, తెల్లరేషన్ కార్డులేనివారికి, అస్సైన్డ్ భూములకు గూడా వర్తింపజేయాలని సభ్యులు సూచించినారు. కార్యక్రమంలో జిల్లాసహకార అధికారి జి. నాగేశ్వర్‌రావు,జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు కె.దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారియం.డిఅఫ్జల్ పాష, నోడల్ ఆఫీసర్ మనోహర్,సంఘ జనరల్ మేనేజర్,యం.రాం రెడ్డి, ఉపాధ్యక్షులు కదారి ఆదాం, కార్యవర్గ సభ్యులు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, కంకల భాగ్య, గజ్జి వీరయ్య, అంబాల రాములు, ఈర్ల మూగయ్య, బేల కనుకమ్మ, కంది రవిందర్ రెడ్డి, కర్రె మహేం దర్, మండ శ్రీనివాస్, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరన్న సభ్యులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగా జయంతి వేడుకల్లో
# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



**కుత్బుల్లాపూర్, జూలై 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఉషా ముల్లపూడి ఆసుపత్రి సమీపంలో కాపు సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ హాజరై, వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాపుల అభివృద్ధి కొరకు, వంగవీటి మోహన్ రంగా చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, ఆయన అభిమానులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యువత దొడ్డి కొమరయ్య
# ఆశాయాల కోసం కృషి చేయాలి

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అతేల్లి అనంతరెడ్డి.**



**చేవెళ్ల జులై 04(నినాదం న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తుల్యమరుడు ఉద్యమ స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య జీవితం నీటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రం శంకర్పల్లి చౌరస్తా లో దొడ్డి కొమురయ్య78 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయూద రైతంగ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత, దొడ్డి కొమరయ్య అని ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో నైజాం,రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా,దున్నేవానికి భూమి లక్ష్యంగా,సాయుధ పోరాటాన్ని దొడ్డి కొమరయ్య అమరత్వంతో కొనసాగిందని అన్నారు. దేశముఖ్,పటేల్,పట్వారిలు,జాగిర్దారులు వ్యతిరేక పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమురయ్య అని, ఆ మహనీయుని ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు భార్య పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీధర్‌రెడ్డిని సన్మానించిన కమ్యూనిస్టు నాయకులు



**చేవెళ్ల జులై 4 (నినాదం న్యూస్):** చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీధర్ రెడ్డిని భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభులింగం బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ ఆనందం సాయిలు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

- **ఎన్టిఏ ని తక్షణమే రద్దు చేయాలి!**
- **వరుస పరీక్షల అవకతవకల పై ఎన్.టి.ఎ.అధికారులపై విచారణ జరపాలి.**
- **విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి**
- **పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల డిమాండ్**



**చేవెళ్ల జులై 04(నినాదం న్యూస్):** జాతీయ పరీక్షలను నిర్వహించడంలో ఎన్టిఏ మరియు విద్యా మంత్రిత్వ శాఖ యొక్క అత్యంత బాధ్య తారాహిత్యాన్ని విద్యార్థి సంఘాలు ( పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ ) తీవ్రంగా ఖండించాయి. వామపక్ష పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి , సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ జాతీయ కమిటీ లివిద్యా సంస్థల భారత్ బంద్‌లి కు పిలుపులో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను పూర్తిగా బంద్ నిర్వహించార్ను.

పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ లు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎన్టిఏ ) ప్రారంభం నుండి మొత్తం విద్యా వ్యవస్థను అపహాస్యం చేస్తుందనీ దేశంలో పరీక్షల నిర్వహణలో ఎన్టిఏ పూర్తిగా అసమర్థంగా ఉంది. అని నీట్ పేపర్ లీక్, సియుఈటి పరీక్షలో పొరపాట్లు మరియు ఇప్పుడు తాజాగా యూజీసీ నెట్ 2024 పరీక్ష సమగ్రంగా నిర్వహించడంలో వైఫల్యం ఎన్టిఏ భాధ్యత రహిత్యానికి, దాని రాజీ ధోరణికి నిదర్శనమన్నారు. నీట్ ప్రశ్నాపత్రం 30 నుండి 32 లక్షలకు అమ్ముడు పోయిందన్నారు. నెట్ ప్రశ్నాపత్రం కూడా 5 నుండి 6 లక్షలకు అమ్ముడు పోయిందని అన్నారు. విద్యార్థుల పరీక్షలకు ముందు “పరీక్షా పే “ చర్చ పెట్టే ప్రధాని నరేంద్ర మోడీ 24 లక్షల మంది నీట్ విద్యార్థులకు నష్టం జరుగుతుంటే ప్రధాని కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే సెంట్రల్ యూనివర్శిటీల ప్రవేశ పరీక్ష ( సియుఈటి ) లో పొరపాట్లు, నీట్ పరీక్ష లీక్ దాని చుట్టూ కొనసాగుతున్న వివాదాల తర్వాత జూన్ నెల 18 వ తేదీన జరిగిన యూజీసీ నెట్ పరీక్ష రద్దు జరిగిందని నిరంతరం విద్యారంగంలో విభేదాలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ కనీసం నివారించే చర్యలు తీసుకోకపోవడంలో విఫలం చెందిందాన్నారు. వీటన్నింటికి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యతల నుంచి తప్పుకోవాలని నీట్, నెట్ పరీక్షలను రాష్ట్రాలు నిర్వహించేందుకు అనుమతించాలని పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. విద్యారంగాన్ని, పరీక్షలను కేంద్రీకృతం చేసి ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేసి విద్యలో మతోన్మాదాన్ని పెంచే దృష్టితో ఎన్ఈపి లో భాగంగా ఎన్టిఏ సృష్టించడం వెనుక ఉన్న కుట్రను తిప్పికొట్టాలని, విద్యార్థులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పిడిఎస్ యు డివిజన్ అధ్యక్షుడు కొజ్జంకి జైపాల్, ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్, మండల అధ్యక్షుడు అశోక్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షులు సాయి, గణేష్, నాయకులు : బన్నీ, విజయ్, సిద్ధార్థ్, అక్రమ్, శివ ప్రసాద్, సాయి, హేమంత్, సమీర్ పవన్ కుమార్, చందు, చారి, సందీప్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు...

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారంకై పోరాడాలి

## సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, జూలై 4 (నినాదం న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర ప్రభుత్వ కార్మిక మతోన్మాద విధానాలపై పోరాడాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ తెలిపారు. సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో జరిగిన దొడ్డి కొమురయ్య 78 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ 1946 లో తెలంగాణ ప్రాంతం లో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, భూమి, భుక్తి వెట్టి చాకిరి విముక్తి నిజాం నవాబు, దొరల భూస్వామ్య వ్యవస్థ కు వ్యతిరేకంగా సామాన్యులు ఆయుధం పట్టి ఎర్రజెండా నాయకత్వంలో పోరాటం చేశారు. చాకలి ఆయిలమ్మ భూమీ పై కన్నేసిన ఇసునూర్ రామ చంద్రరెడ్డికి వ్యతిరేకంగా ప్రజలందరూ కదివెండి గ్రామంలో జరిపిన ర్యాలీ లో దొరల భూస్వామ్య గుండాలు జరిపిన కాల్పుల్లో మరణించిన వీరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. కొమరయ్య మరణం యావత్ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి చివరకి నైజాం నవాబు గోరి కట్టి దున్నే వానికి భూమి హక్కు సాధించుకున్న చరిత్ర ఎర్ర జెండా నాయకత్వం నడిసిన తెలంగాణ రైతాంగ పోరాటానికి దక్కిందన్నారు. ఈ 78 ఏండ్ల చరిత్రలో నేడు కేంద్రం లో ఉన్నా బిజెపి ప్రజలను విభజించు పాలించు అనే బ్రిటిష్ దోపిడీ విధానాన్ని నేడూ అమలు జరుపు తున్నారన్నారు. నిరుద్యోగం, అధిక ధరలు,ప్రయివేటీకరణ,ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్రము లోనీ బిజెపి సంకీర్తన ప్రభుత్వ కార్మిక చట్టాల సవరణ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, మత రాజకీయాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అయన కొరారు. ఈ కార్యమంలో సిపిఎం సీనియర్ నాయకులు జి వెంకన్న, పార్టీ మండల కమిటీ సభ్యులు ఆర్. స్వాతి, ఎస్ కె బురాన్, కే శీను, కరుణాకర్, సాధులు, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూములకు హద్దులు నిర్ణయించే పనులు త్వరలో షురూ..

## ఆర్డిఓ. జి శ్రీనివాసరావు.



**మిర్యాలగూడ, జూలై 3:-(నినాదం న్యూస్)** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని అటవీ భూములకు హద్దులు నిర్ణయించే పనులను త్వరలో చేపట్టనున్నామని మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో ఇచ్చిన ఆదేశాల మేరకు త్వరలో డివిజన్ లోని దామరచర్ల, అడవిదేవులపాల్లి, తిరుమల్గిరిసాగర్, పెద్దవూర మండలాల్లో అటవీ భూముల రక్షణకు చర్యలు తీసుకోనున్నట్టు ఆయన అన్నారు. అదేవిధంగా కొత్తగా భూఆక్రమణలు అడ్డుకొనున్నట్టు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగా మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు, తడకమళ్ల, వేములపల్లి మండలం సల్కునూరు, రావులపెంట గ్రామాల్లో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు అవగాహన కల్పించామని, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు. వనమహోత్సవం కింద ప్రతి గ్రామంలో మొక్కలు నాటనున్నమని, వాటిని రక్షించే, ఎండి పోకుండా జాగ్రత్తలు పాటించాలనీ ప్రజలకు అవగాహన కల్పించనున్నా మని తెలిపారు. సీజనల్ వ్యాధులు నివారించేందుకు చర్యలు తీసుకోనున్నామని ఆయన అన్నారు. చెరువులు, కుంటల ఆక్రమణ, మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించామని ఆయన తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎస్పి రాజశేఖర్ రాజు, పోలీస్, వైద్యారోగ్య శాఖ, నీటిపారుదల శాఖ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చాయ్ బిస్కెట్లకే పరిమితమయ్యాం...

## ఐదేళ్ల పదవి కాలం పై ఓ ఎంపీటీసీ ఆవేదన




**కోదాడ,జూలై 3(నినాదం న్యూస్):** ప్రజా సేవ చేయాలనే రెట్టించిన ఉత్సాహంతో ఎన్నికల్లో నిలబడి ఎంపీటీసీగా గెలుపు సాధించాం. కేవలం ప్రజా ప్రతినిధిగా మాత్రమే సంతృప్తి నిచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చటంలో పూర్తిగా విఫలమయ్యామని బాధ ఇప్పటికీ ఉందని కోదాడ మండలం కూచిపూడి గ్రామ ఎంపీటీసీ శంకరిశెట్టి కోటేశ్వరరావు తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఎంపీటీసీల పదవీ కాలం ఐదేళ్లు పూర్తి కావడంతో బుధవారం కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో వారికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు.సమావేశానికి హాజరైన కూచిపూడి ఎంపిటిసి శంకర శెట్టి కోటేశ్వరరావు తన ఆవేదనను వెళ్లబుచ్చుకు న్నారు. ఈ ఐదేళ్ల పదవీకాలంలో తాను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయానని బాధపడ్డారు. ఎంపీటీసీలు కేవలం జనరల్ బాడీ సమావేశాలకు హాజరై చాయ్ బిస్కెట్ తీసుకునేందుకే పరిమితం అయ్యామని ఆయన బాధపడ్డారు. ఎంపీటీసీలకు గ్రామపంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో ప్రోటోకాల్ ప్రకారం కనీసం కుర్చీ కూడా ఉండదని ఎంపీటీసీ అయ్యాకే తెలిసిందని ఆయన అన్నారు . ఈ ఐదేళ్ల కాలంలో కేవలం ఐదు లక్షల రూపాయల నిధులు మాత్రమే తనకు మంజూరని అన్నారు. ఈ నిధులతో ఎం పనులు చక్కబెట్టాలని , సర్పంచి లాగే తాము ప్రజలతో ఎన్నుకోబడ్డప్పటికీ మాకు కనీస గౌరవం లేకుండా పోయిందని తెలిపారు. ఈ ప్రభుత్వంలోనైనా ఎంపీటీసీలకు కనీస గౌరవం గ్రామపంచాయతీ కేటాయించిన నిధుల్లో సగం మేర కేటాయిస్తే బాగుంటుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం..!




**పాలేరు జూలై 4 (నినాదం న్యూస్) :** నీట్ సమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువజన సంఘాల పిలుపు మేరకు ఆయా సంఘాల ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీపై సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎన్‌టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నూతన విద్యా విధానం అమలు చేయాలి నీప్ రద్దు చేయడం తో పాటు విద్యారంగంలో కాషాయీకరణ మతోన్మాద విధానాలకు తొలగించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్.నాగుల్ మీరా, ఎస్ఎఫ్ఐజిల్లా నాయకులు హరీష్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ముత్తనరపు కిషోర్, విద్యార్థి నాయకులు షేక్.ఉస్మాన్,నవీన్,దీపక్, సన్నీ,వేణు, యశ్వంత్, సాయి,అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# మనిషి చేసే ప్రతి చర్యకి ప్రతిఫలం అనుభవించి తీరాలి : గరికపాటి




**సూర్యాపేట జిల్లా ప్రతి నిధి జూలై 3 (నినాదం న్యూస్)** ప్రతి మనిషి చేసే మంచి కర్మలకి మంచి ప్రతిఫలం, చెడు కర్మలకి చెడు ప్రతిఫలం అనుభవించి తీరాలని మహా సహస్ర అవధాని,పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నర్సింహారావు అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రం రవి ఫంక్షన్ హాల్ లో కర్మ సిద్ధాంతం పై అధ్యాత్మిక ప్రవచనాలను ఉద్దేశించి మాట్లాడారు. కర్మ అంటే మానసికముగా గాని, శారీరకముగాగాని చేసింది. ఈ ప్రపంచములో ప్రతి జీవి జన్మించడానికి కారణము ఆ జీవి అంతకు ముందు చేసిన కర్మ ఫలాలే. చెడు కర్మకి ఫలితము పాపం, పాపానికి దుఃఖము, మంచి కర్మకి ఫలితము పుణ్యము. పుణ్యానికి సుఖము అనుభవించాలి. వాటిని అనుభవించడానికే ప్రతి జీవి జన్మని తీసుకుంటుంది. ఇది హిందూ సనాతన ధర్మము చెప్పే కర్మ సిద్ధాంతము.దీని ప్రకారము పుట్టడానికి మునుపు ఆ జీవి కొంత కర్మ చేసుండొచ్చు, ఆ కర్మఫలం అతను ఆ జన్మలో అనుభవించకపోతే దాన్ని అనుభవించడానికి మళ్ళీ జన్మిస్తాడు. ఆ కర్మ ఇంకా మిగిలి ఉంటే దాన్ని అనుభవించడానికి ఈ జన్మ లాగే మరో జన్మని తీసుకోవచ్చు. గత జన్మ లాగే ఈ జన్మలో కూడా మరి కాస్త కర్మని చేసి అనుభవించాల్సిన కర్మని పెంచుకోవచ్చు. భగవంతుడే వారి చేత చేయించాడని వారి నమ్మకం.విధిరాత నే వారు కర్మగా భావిస్తారు. మనుషులు మంచి, చెడులలో దేన్ని ఎంచుకో వాలో వారికే వదిలారు, కాని వాటి ప్రతి ఫలాలు అనుభవించేలా చేయడం భగవంతుని ఆధీనంలో ఉంటుంది.మనిషి ఆధీనంలో కర్మ, భగవంతుని ఆధీనంలో కర్మ ఫలం ఉంటాయి.ఎవరు చేసిన పాపం,పుణ్యం వారు ఒంటరిగా, స్వంతముగా అనుభవించాలి. ఎందుకంటే వారి పాప పుణ్యాలు వారికి మాత్రమే పరిమితము. తల్లి తండ్రులు చేసిన పాపం పిల్లలకు సంక్రమిస్తుందనడంలో నిజం లేదు.అందుకే ధార్మికులు వీటిని వదిలి జీవించు టకు ఉత్తమ జీవనగతిగా పేర్కొంటారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల బియ్యం పక్కదారి

## ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ లక్షల్లో సంపాదన

**మంథని టౌన్ జూలై 4 (నినాదం న్యూస్)** మంథని మండలంలో పేదల బియ్యం పక్కదారి పడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు మంథని సురేష్, లైసెట్టి రాజులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో పేదల బియ్యం దందా కొనసాగిస్తూ దళారులు లక్షల్లో సొమ్ముసంపాదిం చుకుంటున్నారనివారుపేర్కొన్నారు. మండలంలో బియ్యం దందా కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు మాఫియాను తలదన్నేలా బియ్యం దందా కొనసాగుతుందని మంథని నుండి ఇతర రాష్ట్రాలకు తరలించి దళారులు లక్షల్లో సంపాదించుకుంటున్నారని వారు ఆరోపించారు. మంథనిలో పేదల బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం దృష్టికి ,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.

## పోరాటానికి స్ఫూర్తి ప్రదాత
# దొడ్డి కొమరయ్య

### దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిద్దాం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల జూలై 04 (నినాదం న్యూస్):** తెలంగాణ రైతంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి అన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తా దగ్గర తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె రామస్వామి హాజరై పూలమాలతో దొడ్డి కుమరయ్య గారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నైజాం రాజ్యానా విశ్వ రాక్షసుడైన విసునూరి దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి పాలించుచున్న ఆపాల కడవెండిలో ప్రజల హక్కుల కోసం ఎర్రజెండా చేతబట్టి ముందుండి పోరాడిన దొడ్డి కుమరయ్యఆశయాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభులింగం బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య సిపిఐ మండల పార్టీ కార్య దర్శి ఎం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎండి మక్బూల్ ఏఐటీయూసీ మం డల అధ్యక్షుడు శివ ఆనందం సాయిలు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి వద్ద బోర్వెల్ మంజూరు.

**ధర్మారం జూలై 4 ( నినాదం న్యూస్):** ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి సి డి పి. నిధుల నుండి 130,000 రూపాయలు ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి గుడి వద్ద బోర్వెల్ , పంపుసెట్ బిగించారు. అజయ్ పాల్ రెడ్డి ఎంపిటిసి పత్తిపాక నర్సింగాపూర్ వేయిం చారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు గొడుగు మల్లయ్య, కనకట్ల పెద్ద సత్తయ్య, చీకట్ల చంద్రయ్య, కనకట్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని కనకయ్య, డైరెక్టర్ బిద్దం లింగారెడ్డి, బంగుటం కొమురయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు బిద్దం గంగారెడ్డి, కార్యనిర్వాధ్యక్షులు స్వర్ణం భూమేష్, కాశిరెడ్డి మల్లా రెడ్డి, సత్తయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారుచేస్తే
# పీడీ చట్టం కింద అరెస్టు




**మెట్‌పల్లి. జూలై 04. నినాదం ప్రతినిధి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి డి ఎస్పి ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో. రాష్ట్రాన్ని గుడుంబా/సారా రహిత రాష్ట్రంగా మార్చాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో జగిత్యాల నూతన ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు . పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ,మెట్‌పల్లి డిఎస్పి ఉమామహేశ్వర రావు నిర్వహించడం జరిగింది. సమావేశంలో ఎట్టి పరిస్థితుల్లో గుడుంబా తయారీ, అమ్మకం, సరఫరా దారులను ఉపేక్షించేది లేదని ఎవరైనా నేరం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు ఎక్సైజ్ పోలీసులు నాటు సారాయి లేకుండా చేయాలని ఈ సందర్భంగా కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. సారా తయారీ దారులకు సారా తయారీకి ఉపయోగించే బెల్లం, పట్టిక అమ్మే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ చట్టం కింద అరెస్టు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో మెట్ పల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వినోద్ రాథోడ్, జగిత్యాల ఇన్స్పెక్టర్ వై. సర్వేశ్వరరావు మరియు మెట్ పల్లి ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, కోరుట్ల ఇన్స్పెక్టర్ సురేష్ బాబు ఎస్సైలు,ఎక్సైజ్ ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారిగా నవీన్ కుమార్ బాధ్యతల స్వీకరణ...



**జమ్మికుంట జూలై 4బి(నినాదం న్యూస్):** జమ్మికుంట మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జి నవీన్ కుమార్ జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ కరీంనగర్ గురువారం జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన నవీన్‌కుమార్‌ను జమ్మికుంట ఎంపీడీవో కే భీమేష్ ఎంపీఓ సతీష్ కుమార్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందజేసి శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే భీమేష్ ఎంపీఓ సతీష్ కుమార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని జిల్లాలో

# విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 4,(నినాదం న్యూస్ )** జీవరాశి మనుగడకు ప్రాణవాయువును అందించే మొక్కల సంరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి లతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఉపాధి హామీ పథకం ఎ. పి. ఓ. లతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో ద్వారా 53 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, అటవీశాఖ ఆధ్వర్యంలో 18 లక్షల మొక్కలు, ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు, కళాశాలలు, రహదారులకు ఇరువైపులా సుమారు 35 లక్షల మొక్కలు నాటవలసి ఉంటుందని తెలిపారు. మొక్కలు నాటేందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గుంతల త్రవ్వకాలు ప్రారంభించాలని, ఒకే రోజున పెద్ద ఎత్తున ముక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెరువు కట్టలు, కాలువల గట్టు లపై మొక్కలు నాటాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులలో పెండింగ్ ఉన్న వాటిని పరిశీలించి వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిర్పూర్ కాగితపు పరిశ్రమ నిర్వహణ దృష్ట్యా ఇక్కడి రైతులకు నీలగిరి, సుబాబుల్ చెట్ల పెంపకంపై అవగాహన కల్పించాలని, ప్లాంటేషన్ల పెంపకం ద్వారా మంచి ఆదాయం వస్తుందని రైతులకు వివరించి ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నన్నారు.

# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమిష్టిగా సాధిద్దాం!

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 04(నినాదం న్యూస్):** %జిల్లాలో సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమన్వయంతో కృషిచేసి పూర్తిస్థాయిలో సాధిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ లతో కలిసి జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, శిశు, సంక్షేమ శాఖ సిబ్బంది, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో నీతి అయోగ్ సంపూర్ణత అభియాన్ లక్ష్యాల సాధన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీతి అయోగ్ లో భాగంగా వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, మహిళలు, శిశువుల సంక్షేమం సంబంధిత అంశాలపై సంపూర్ణత అభియాన్ ద్వారా ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాను సంపూర్ణత అభియాన్ ద్వారా ప్రథమ స్థానంలో ఉంచేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పని చేస్తూ ఉద్యోగులు, అంగన్వాడి సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలు తమ సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వివరాలు నమోదు చేసుకుని ప్రతి నెల సమయానుసారంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, పౌష్టిక ఆహారం, మందులు సకాలంలో తీసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు ప్రజలకు వివరించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు పోషక విలువలు కలిగిన ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని, గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మహిళలకు తెలియజేయాలని అన్నారు. ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలోని మట్టిని భూసార పరీక్షలు చేయించుకొని కార్డులను పొందాలని, పరీక్ష నివేదిక ఆధారంగా సాగు చేయవలసిన పంటలపై రైతులకు మెలకువలు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 1 సంవత్సరం లోపు వయసు గల పిల్లలందరికీ 100 శాతం టీకాలు అందించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన నిత్య అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యారంగంలో రాణించాలని అన్నారు. మహిళ స్వయం సహాయక సంఘాలకు మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేయూతనందిస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నిర్దేశిత అంశాలపై అధికారులు సమిష్టిగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి, విద్య, ఐ. సి. డి. ఎస్. ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించి వైద్య శిబిరంలో స్వయంగా బి. పి. పరీక్ష చేయించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం, జెడ్. పి. టి. సి. లు నాగేశ్వర్ రావు, శ్రీరామరావు, సంతోష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఎ. పి. డి. రామకృష్ణ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ కుంభకోణంపై దేశ ప్రధాని మౌనం వీడాలి

# సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి.

### మిర్యాలగూడలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**మిర్యాలగూడ, జూలై 4:(నినాదం న్యూస్):** మే 5 న ఎంబీబీఎస్,ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిం చిన నీట్-యూజీ 2024 ఎంట్రన్స్ లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని,అక్రమాలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) శాశ్వతంగా రద్దు చేయాలని, జాతీయ స్థాయి పరీక్ష విధానాన్ని రద్దు చేసి,రాష్ట్రాల పరిధిలోనే నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 7900 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అఖిల భారత విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా మిర్యాలగూడ ఎస్ఎఫ్ఐ,ఎన్ఎస్ యుఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. పట్టణంలోని కేజీ టూ పీజీ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఎండి.అరిఫ్ లు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందన్నారు. నీట్ పేపర్స్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ ప్రజా ప్రతినిధుల హస్తం ఉన్నదని అందుకే విచారణ చేయడానికి వెనకడుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలో బిహార్, యూపీ, గుజరాత్ లో రూ.34 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని బీజేపీ మోడీ ప్రభుత్వంపై వారు మండి పడ్డారు. నిట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందని, నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని స్పష్టంగా అర్థం అవుతున్నదన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా అర్థమయితున్నదన్నారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులు సమాధానం సమాధానం చెప్పాలన్నారు. మళ్ళీ నీట్ పరిక్ష నిర్వహించాలని, దోషులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. ఆవులకు అన్యాయం జరిగితే రోడ్లమీదికొచ్చి గగ్గోలు పెట్టె మతోన్మాదులు 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించి నీట్ పేపర్ లీకేజీ అవుతే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేంద్రం ప్రభుత్వాన్ని నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యార్థులకు, దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 7900 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వదూద్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ టౌన్ కార్యదర్శి నుమాన్ మిర్యాలగూడ మండల కార్యదర్శి వంశీ అధ్యక్షుడు మణి, నాయకులు ప్రసన్న, అనిల్, నగపుష్ప, రోమన్, ఉపేందర్, సూర్య, కిరణ్ పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ముదిరాజ్ మహాసభ ఉప అధ్యక్షుడిగా

# బోయిని హన్మాండ్లు ముదిరాజ్ నియామకం



**మల్లాపూర్, జూలై 04 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పులి నరసయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపా అధ్యక్షులుగా బోయిని హన్మాండ్లు ముదిరాజ్ నియమించారు. ఈ సందర్బంగా హన్మాండ్లు మాట్లాడుతూ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు పులి నరసన్నకు, మల్లాపూర్ మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం నాయకులు ఉమ్మడి వెంకట్, దండవేని రాజేందర్, దాసరి మహేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ సమస్యలపై హక్కులపై నిరంతరం శ్రమిస్తానని ముదిరాజుల చిరకాల ఆకాంక్ష బిసి.ఏ సాధించడానికి తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.

# నేత్రదానంతో చిదురాల వెంకటయ్య చూపు సజీవం

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**

**- నేత్రాలను సేకరించిన ఎల్ వి పి టెక్నీషియన్ నరేందం**

**జమ్మికుంట, జూలై 4 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణానికి చెందిన చిదురాల వెంకటయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చందా .వారి సమీప బంధువు ,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి అయిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, నేత్రదానం పై అవగాహన కల్పించగా వెంకటయ్య కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో కరీంనగర్ జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్య క్షుడు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో,వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ కు పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు కోడండ్లు స్వర్గీయ సదాశివుడు స్వరూప, కృష్ణమూర్తి,రాధిక , భాస్కర్, జ్యోతి లకు,కూతుర్లు అల్లుండ్లు భాగ్యలక్ష్మి,(కీ.శే.రాజన్న),రమాదేవి సుధాకర్ ల కు , అవగాహన కల్పించిన డీలర్ వెంకన్నకు.. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,నరహరి,లగిశెట్టి చంద్రమౌళి,బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



**నేత్రదానం పై అపోహలు వద్దు**
**- సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నరహరి**

నేత్రదానం చేయడంవల్ల మరొకరికి చూపు ప్రసాదించి వారికి సహాయం చేసిన వారం అవుతామని నేత్రదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని మనము బ్రతికున్నప్పుడే కండ్లు మనకు పనికి వస్తాయని మనం చనిపోయిన తర్వాత మన కళ్ళను మట్టిలో కలిసిపోకుండా వేరే వారికి దానం చేస్తే మనం చనిపోయిన మన కళ్ళు సజీవంగా ఉంటాయని నేత్ర దానం చేయడంపై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు.

# ఘనంగా తెలంగాణ భగత్ సింగ్ కొమరయ్య 78వ వర్ధంతి

**అల్వాల్, జూలై, 4(నినాదం న్యూస్)** భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ తొలి అమరుడు తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమరయ్య కురుమ గారి 78వ వర్ధంతి సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో దొడ్డి కొమరయ్య కురుమ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వగ్గు చంద్రశేఖర్ రావు కురుమ, జంట నగరాల ఉపాధ్యక్షులు చేగూరి రామ్మోహన్ కురుమ, మల్కాజ్గిరి అధ్యక్షులు జోగు వెంకటేష్ కురుమ, ఉపాధ్యక్షులు ఇరుమళ్ళ మల్లేష్ కురుమ, కోశాధికారి వగ్గు మురళీకృష్ణ కురుమ మాజీ అధ్యక్షులు పేర్నె ఆంజనేయులు కురుమ మరియు జోగు శ్రీనివాస్ కురుమ,వినాయక నగర్ డివిజన్ అధ్యక్షులు కానుగంటి పరంధాములు కురుమ,,ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కాషా నగేష్ కురుమ,బీసీ నాయకులు కరణం గోపి, అప్పాల శ్రీనివాస్, జీడి నవీన్ గౌడ్, జినుకుల రమేష్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించినారు



# బొగ్గు గనులను నామినేషన్ ద్వారా సింగరేణికి ఇవ్వాలి : సీపిఐ

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 04(నినాదం న్యూస్)** తెలంగాణలో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా నామినేషన్ కింద సింగరేణి కి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీ. పి. ఐ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 12 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని సిపిఐ కొమురం భీమ్ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ పత్రిక విలేకరుల సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థలకు ఇవ్వకుండా వేలం ద్వారా ప్రైవేటు వారికి ఇచ్చేం దుకు నిర్ణయం తీసుకుందని ఆయన ఆరోపిం చారు. తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణికి ఇవ్వాల ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏఐటియుసి విన్నవించినా, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వల్ల బొగ్గు గనులను వేలం వేస్తున్నారని ఆయన విమర్శించారు. దీని వల్ల సింగరేణికి భవిష్య త్తులో మనుగడ ఉండదని, మూత పడుతుందని, అదేవిధంగా తెలంగాణ ప్రజల కు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. బొగ్గు గనులను వేలం వేయకుండా ఎం.ఎం.డి.ఆర్ చట్టం కింద నామినేషన్ పద్దతిలో ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన విధంగా సింగరేణి కి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఏఐటియుసి రాష్ట్ర పిలుపు మేరకు జూలై 5 న కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని, జూలై 8 నుంచి 12 వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరుగుతుందని, జూలై 10 న జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ధర్నా జరుగుతుందని, జూలై 17న హైదరాబాద్ లో వేలం వేసే ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయనైనదని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో సింగరేణి మనుగడ కొనసాగాలంటే పెద్ద ఎత్తున జరిగే ఆందోళన కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐటియుసిగోలేటి బ్రాంచ్ కార్యదర్శి సోమరం తిరుపతి, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి రాయిల్లా నర్సయ్య, యూనియన్ నాయకులు రమేష్,సురేష్ పార్టీ నాయకులు మోర్ల శ్యామ్ రావు తోట రాంచేందర్ శ్యామల పాల్గొన్నారు.అనంతరం వాల్ పోస్టర్ లు విడుదల చేశారు



# ధర్మారంలో వాహన తనిఖీలు



**ధర్మారం జూలై 4 (నినాదం న్యూస్):** ధర్మారంలో నూతన నంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ శీలం లక్ష్మణ్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఇట్టి వాహన తనిఖీలలో చోదకులు అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని మరియు వాహనాలకు సంభందించిన అన్ని డాక్యుమెంట్స్ నీ తమ వెంట ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దు అని, ఒకవేళ అలా నడిపి నట్లయితే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన దిశగా పాటుపడదాం: జిల్లా కలెక్టర్

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 4, (నినాదం న్యూస్)** తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన దిశగా అందరం కలిసి పాటుపడదామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి సాయుధ పోరాట యోధుడిగా దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరికి గురవుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విముక్తి కొరకు పోరాడారని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారి ఆశయాల సాధనకు అందరం కలిసి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, ఆసిఫాబాద్ జెడ్. పి. టి. సి. అరిగెల నాగేశ్వరరావు, యాదవ సంఘం నాయకులు మల్లికార్జున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటిసి శ్రీరాం శ్యామ్



**జమ్మికుంట, జూలై 4 (నినాదం న్యూస్)** హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి గుండెపోటుతో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టి పి సి సి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి కి విష్ణువర్ధన్ రెడ్డి స్వయాన సోదరుడు. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట జడ్పీటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ పట్టణంలోని కృష్ణారెడ్డి నివాసానికి చేరుకొని మృతుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పత్తి కృష్ణారెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ విష్ణువర్ధన్ రెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని అన్నారు . అతి చిన్న వయసులోనే గుండెపోటు రావడం బాధాకరమని విష్ణువర్ధన్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు జడ్పీటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్.చల్ల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ లింగారావు, ఫిషరీస్ కోపరేటివ్ మెంబర్ జిల్లా మెంబర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన రామచందర్



**చింతపల్లి, జూలై 4 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మల్లెకేడి. రాంచం దర్‌కు డాక్టరేట్ పట్టా లభించింది. డాక్టర్.కె.చంద్రశేఖరరావు పర్యవేక్ష ణలో మహాశ్వేతాదేవి–కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవన చిత్రణ' అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్‌ను ప్రకటించింది.ఈ సందర్భంగా డాక్టర్ బి. రాజ రత్నం, ప్రొఫెసర్ సి కాసిం, డాక్టర్.చావ్వా.వెంకట్ రెడ్డి ,డాక్టర్ సిల్మా నాయక్, డాక్టర్ చంద్రశేఖర్ రావు, డాక్టర్ జగన్నాథ రావు, డాక్టర్ బండారి ప్రేమ కుమార్‌లతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు,తదితరులు డాక్టర్ రామచందర్‌ను అభినందించారు. పరిశోధనలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ డాక్టర్ రామచందర్ ధన్యవాదాలు తెలియజేసారు.

## అనంతగిరి మండల ప్రత్యేక అధికారిగా డా.కుమారస్వామి అసోడా



**కోదాడ,జూలై 4 (నినాదం న్యూస్):**మండల ప్రజా పరిషత్ కు ఎన్నికైన సభ్యుల పదవి కాలం బుధవారంతో ముగియడంతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశానుసారం అనంతగిరి మండల ప్రజా పరిషత్ కు ప్రత్యేక అధికారిగా జిల్లా వెటర్నరీ,పశు సంవర్ధక అధికారి డాక్టర్ కుమారస్వామి అసోడా గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనంతగిరి మండల అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని,మాజీ ప్రజాప్రతినిధులు సహకరించాలని ఈ మేరకు వారు కోరారు.ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన డా.కుమారస్వామి అసోడాకు ఎంపీడీవో నాగేశ్వరరావు, తాజా మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,మండల పరిషత్ సిబ్బంది స్వాగతం పలికారు.

# మాకు ఆ ప్రిన్సిపాల్ వద్దు

**అసౌకర్యాలను ప్రశ్నిస్తే వేదింపులకు గురిచేస్తుంది - ఫేర్వెల్ పార్టీ అంటూ తమ దగ్గర డబ్బులు వసూలు చేశారు**

**- ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థి సంఘం నాయకులతో ఆందోళన**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 4 (నినాదం న్యూస్):** అసౌకర్యాలను ప్రశ్నిస్తే తమను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని గురువారం సూర్యాపేట మండలం బాలెంల సాంఘిక సంక్షే మ గురుకుల పాఠశాల విద్యార్థినిలు విద్యార్థి సంఘం నాయకులతో రోడ్డు పై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. సరైన వసతులపై ప్రశ్నిస్తే మీకు టీసీలు ఇస్తానని మీకు దిక్కున్న చోట చెప్పుకోమని ప్రిన్సిపల్ బెదిరిస్తుందని విద్యార్థినిలు వాపోయారు. తినే ఆహారంలో పురుగులు వస్తున్నాయని ప్రశ్నిస్తే బూతులు తిడుతూ దుర్భాషలాడుతుందని తెలిపారు. పెర్వల్ పార్టీ కొరకు తమ దగ్గర నుండి 40 వేల రూపాయ లను వసూలు చేశారని తమకు ఆ డబ్బులు ఇంతవరకు తిరిగి ఇవ్వలేదని అన్నారు. తాము డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నామని మా స్నేహితులను మమ్ములను కొడుతుందని వాపోయారు. దిక్కులేక గతిలేక గురుకులాలలో చదువుతున్నారంటూ తమను రోజు కించ పరుస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



**ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి: విద్యార్థి నేత లింగయ్య యాదవ్**

విద్యార్థులను భౌతికంగా మానసికంగా వేధిస్తున్న ప్రిన్సిపాల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర నేత లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. విద్యార్థినిలపై చేయి చేసుకోవడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థినిలతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న ఆయనను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.

## ట్రిబుల్ ఐటీ లో సీట్ సాధించిన అంకిత



**చింతపల్లి, జూలై 4 (నినాదం న్యూస్)** మండలంలోని గడియగౌరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థిని చెట్టుమల్ల అంకిత ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం పట్ల ఆ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. అంతకుముందు పాఠశాల హెడ్మాస్టర్ గా ఉండి, ఇటీవల బదిలీపై వెళ్లిన జంగయ్య ఎంతో పట్టుదల, క్రమశిక్షణతో పదో తరగతి విద్యార్థులను పాఠశాలలో ప్రైవేటు తరగతులు నిర్వహించి చదివించేవారని తెలుస్తోంది. దాంతో పదో తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణులైనారు. ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన అంకిత తండ్రి సురేష్ మేస్త్రి పని చేస్తూ ,తల్లి కూలి పని చేస్తూ తమ పిల్లలను ఎంతో క్రమశిక్షణతో చదివించారు. దాంతో అంకిత ఎంతో కష్టపడి చదివి ట్రిబుల్ ఐటీలో సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి సుమలత జంగయ్య సదాలక్ష్మి అచ్చాలి సైదులు కృష్ణ ఆర్ ఎల్ ఎన్ మూర్తి, ఎండి షరీఫ్.లతోపాటు అటెండర్ రవూఫ్ తదితరులు అంకితను అభినందించారు.

## శాశ్వత భవనాలు మంజూరు చేస్తా:మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**తుంగతుర్తి,జూలై 4(నినాదం న్యూస్):**తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమా ఆటోగ్రాపి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ వెళ్తూ మార్గమధ్యలో నాగారం ఆర్అండ్‌బి బంగ్లా వద్ద కాంగ్రెస్ నాయకులతో కొద్ది సేపు ముచ్చటించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ నాగారం బంగ్లాలోని ఇన్స్పెక్షన్ బంగ్లా శిథిలావస్థకు చేరిందని దాని తొలగించి రెండు కోట్ల తో పునర్నిర్మానం చేపడతామని దానితోపాటే ప్రజావసరాలు నిమిత్తం మరో రెండు భవనాలు ప్రభుత్వ ఆఫీసుల కోసం నిర్మాణం చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.నాగారం మండల కేంద్రానికి ప్రత్యేకంగా పేదల కోసం 300 ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ హయాంలో జగదీష్ రెడ్డి తన స్వలాభం కోసం వరద ఊరిపైకి వచ్చేలాగా ఆనకట్టలు కట్టి ఎత్తైన భవనాన్ని నిర్మించుకున్నాడని ఎద్దేవా చేశారు. అనంతరం ఇటీవల పసునూరు పాల సంఘం చైర్మన్ గా ఎన్నికైన బిక్కి శ్రీనును మంత్రి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జాజుల వీరయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయి కుమార్, కన్నెబోయిన వెంకట బిక్షం,విజయ్ కుమార్ రెడ్డి,ఓరుగంటి సత్యానారాయణ,కడారి సోమయ్య,ముకుంద రెడ్డి,యాదవ రెడ్డిపాల్గొన్నారు.

## ఎంపీపీ, జడ్పీటిసిలను ఘనంగా సన్మానించిన చౌటుప్పల్ పాత్రికేయులు



**చౌటుప్పల్. జులై 4 (నినాదం న్యూస్)** చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఎంపీపీ, జడ్పీటిసి ల వీడ్కోలు సన్మాన మహొత్సవ కార్యక్రమంలో చౌటుప్పల్ పాత్రికేయులు ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డిలకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రసాని సతీష్ కుమార్,ఉదరి మహేష్,పల్లపు కృష్ణ, తిరుమలగిరి వెంకటేశ్వర్లు, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహించి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు



**మిర్యాలగూడ, జూలై 4(నినాదం న్యూస్)**ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లి గ్రామంలో పారిశుద్యాన్ని అధికారులు పరిశీలించారు. రోడ్లపై బర్రెలు కట్టకుండా, ఇండ్ల మధ్యలో పెంట కుప్పలు వేయకుండా యజమానులకు తెలిపారు. రెండు రోజుల్లో రోడ్లు నీటుగా చేయుటకు పెంటకుప్పలు తీసివేయాలని, బర్రెలను వారి కొటాల్లో కట్టివేయాలని కోరారు. వర్షము పడితే పెంట కుప్పల వలన ఈగలు దోమలు వ్యాప్తి చెంది వాంతులు, విరేచనాలు, జ్వరాలు వస్తాయని తెలిపారు. ఇంటి పరిసరాల చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, గ్రామ ప్రత్యేక అధికారి శేషగిరిశర్మ, ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, పంచాయతీ కార్యదర్శి విజయ్, ప్రధానోపాధ్యాయులు బాలునాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు, గార్లపాటి జ్యోతి, విలేజ్ ఆర్గనైజర్లు చంద్రకళ రేణుక సావిత్రి స్రవంతి ఉమా,ఆశా వర్కర్లు శశికళ లక్ష్మి, అంగన్వాడి టీచర్స్ జయలక్ష్మి సత్యలక్ష్మి భాగ్యలక్ష్మి నాగూర్ బి, విద్యుత్ లైన్మాన్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో ప్రజావాణి కింద ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 4 (నినాదం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించి, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన మీదట గోడౌన్‌లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## ధరణి ధరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం తగదు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 4 (నినాదం న్యూస్) :** ధరణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వానికి తావులేకుండా యుద్ధప్రాతిపదికన పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించి, ధరణి దరఖాస్తుల పరిశీలన, వాటి పరిష్కారం తీరుపై స్థానిక రెవెన్యూ అధికారులతో సమీక్ష జరిపారు. ఆర్మూర్ మండలం పరిధిలో ఆయా మాడ్యూల్స్ లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. ఒకింత ఎక్కువ సంఖ్యలో ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధరణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని గత నెల రోజులుగా సూచిస్తున్నప్పటికీ, వాటి పరిష్కారం విషయంలో ఎందుకు శ్రద్ధ చూపడం లేదని అధికారులను నిలదీశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రికార్డుల ఆధారంగా దరఖాస్తులను వెంటదివెంట పరిష్కరించేందుకు చొరవ చూపాలని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి పెండింగ్ దరఖాస్తులన్నింటిని క్లియర్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు బృందాలను నియమించుకుని క్షేత్రస్థాయి విచారణ జరపాలని, తప్పిదాలకు ఆస్కారం లేకుండా వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను నిబంధనలకు అనుగుణంగా రూపొందించి ఆర్డీఓ లాగిన్ కు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా నిశిత పరిశీలన జరపాలని ఆర్డీఓకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## అన్ని వర్గాల ఐక్యతతో జిల్లా అభివృద్ధి కోసం పనిచేశాం

### జడ్పీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 04 (నినాదం న్యూస్)** అన్ని వర్గాల ఐక్యతతో వనపర్తి జిల్లా అభివృద్ధి కోసం కలిసి పని చేశామని జడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి అన్నారు గురువారం జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటితో ముగుస్తున్న సందర్భంగా ఈ ఐదేళ్ల కాలంలో తాను పనిచేసిన అనుభూతిని అభివృద్ధిని జిల్లా ప్రజల అనుభూతిని ఎంతో గొప్పదని జెడ్పీ చైర్మన్ అన్నారు ఐదు సంవత్సరాల కాలం పాటు జడ్పీ కి వచ్చిన నిధులు 11 కోట్ల 88 లక్షల 74 వేల 700 నిధులు జనరల్ ఫండ్ కింద రావడం జరిగిందని దాదాపు 500 వర్కులు చేపట్టామని తెలిపారు ముఖ్యంగా ఆరోగ్యం అంగన్వాడీలకు స్కూల్ కాంపౌండ్లకు చిన్న చిన్న పనులకు నిధులను వాడడం జరిగిందని అన్నారు 15వ ఫైనాన్స్ ద్వారా ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం జిల్లా పరిషత్ కు 15వ ఆర్థిక సంఘం కింద 8 కోట్ల దాకా నిధులు వచ్చాయని ఇట్టి నిధులను సబ్ సెంటర్లకు హెల్త్ పరంగా వనపర్తి వీపనగండ్ల లోని సబ్ సెంటర్లకు కంటి వెలుగు కు ట్రైనింగ్ ప్రోగ్రామ్లకు నిధులు ఖర్చు చేసినట్లు జడ్పీ చైర్మన్ తెలిపారు ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పారదర్శకంగా నీతివంతంగా ప్రజలకు సేవ చేసే అదృష్టం రావడం చాలా గొప్పదని అన్నారు.

# కిట్స్ వరంగల్ సంస్థాగత సామాజిక బాధ్యత

## కెయూ పోలీస్ స్టేషన్‌కు కంప్యూటర్లు, ప్రింటర్లను అందించుట



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 04 (నినాదం న్యూస్):** కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) యాజమాన్యం వారు సంస్థాగత సామాజిక బాధ్యత కింద కెయూ పోలీస్ స్టేషన్‌కు నాలుగు కంప్యూటర్లు, రెండు ప్రింటర్లను విరాళంగా అందించిందని, ఫార్మర్ రాజ్య సభ ఎం పి, కిట్స్‌డబ్ల్యు చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు వెల్లడి. కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఫార్మర్ రాజ్య సభ ఎంపి కిట్స్‌డబ్ల్యు చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి, పి నారాయణ రెడ్డి సంస్థాగత సామాజిక బాధ్యత కింద హన్మకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం (కెయూ) పోలీస్ స్టేషన్‌కు అధిక కాన్ఫిగరేషన్‌తో నాలుగు కంప్యూటర్ సిస్టమ్‌లు, రెండు ప్రింటర్‌లను విరాళంగా ఇచ్చారు. ఈ వస్తువులను 2వ జూలై 2024న అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో కెయూ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌బి సంజీవ్‌కి అందజేశారు. సమాజ ప్రయోజనాల కోసం అద్భుతమైన అవకాశం లభించినందుకు మేము చాలా సంతోషిస్తున్నాము.కెయూ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, బి సంజీవ్ తక్షణమే స్పందించి సమాజానికి పోలీసు సేవ గురించి స్ఫూర్తిదాయకమైన పదాలతో సరికొత్త కంప్యూటర్లు, ప్రింటర్లను అందించినందుకు కిట్స్ వరంగల్ యాజమాన్యానికి మేము నిజంగా వినయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సదుపాయం కారణంగా మేము మా కార్యాలయ పనిని నిర్ణీత సమయంలో విజయవంతంగా నిర్వహిస్తున్నాము. నోటీసులు, కార్యాలయ ముద్రిత పత్రాలను పంపిణీ చేయడానికి తక్కువ సమయం తీసుకుంటుంది. సామాజిక బాధ్యత పట్ల తిరుగులేని నిబద్ధతతో ఉన్న కిట్స్ డబ్ల్యు మేనేజ్‌మెంట్ సభ్యులకు మేము మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి చొరవ చూపినందుకు, విద్యార్థులతో పాటు సమాజం కోసం వారి సేవలను మార్పిడి చేసినందుకు మేము మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కిట్స్‌డబ్ల్యు యాజమాన్యం సభ్యులు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి, కెయూ పోలీస్ స్టేషన్, సబ్ ఇన్స్పెక్టర్, పి రాజ్ కుమార్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ యమ్. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ డి ప్రభాకరా చారి పాల్గొన్నారు.

# భారత స్వతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వాల

## అల్లూరికి ఘన నివాళులు అర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 4 (నినాదం న్యూస్) :** ఇందూర్ నగరంలోని కోట గల్లీలో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రతేక అధ్యాయం అని,అగ్గి పిడుగు, మన్నెం వీరుడు, తెలుగు జాతి పౌరుషన్ని ప్రపంచానికి చాటిన వీర కిషోరం మన అల్లూరి సీతారామరాజాని,భారత మాత దాస్య శృంకాలను తెంచడానికి సాగిన సమరంలో తన ప్రాణాలను త్యాగం చేసి మన్యం ప్రజల మాన, ప్రాణ రక్షణకు తెల్ల దొరలను ఎదురించిన వీరుడు మన అల్లూరి అని కొనియాడారు.ఆ మహావీరుడు గిరిజన జాతిని ఏకం చేసి అణగారిన గిరిజన జాతిలో విప్లవ చైతన్యాన్ని రగిలించి గేరిళ్ల యుద్ధ నైపుణ్యాలను నేర్పించి బ్రిటిష్ సామ్రాజన్ని గడ గడలడించిన వీరుడని,ఆ మహావీరుడు గిరిజన జాతికే కాదు యావత్తు భారత దేశానికే ఆదర్శప్రాయం అని,అటువంటి మహనీయున్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోని సమాజంలో జరుగుతున్నా అన్యాయాలను ఎదురించే విధంగా, అవసరమైతే భారత దేశం (భారత మాత )కోసం ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ అల్లూరి సీతారామరాజు పోరాటాలకు గుర్తుగా 125వ జయంతి రోజు అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందని గుర్తు చేసారు ఈ కార్యక్రమంలో విగ్రహం కమిటీ అధ్యక్షులు అడ్వొకేట్ సుదర్శన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, శక్తి కేంద్ర ఇంచార్జి పల్నాటి కార్తీక్, హరీష్ రెడ్డి, ఆనంద్, పవన్ ముందడ, కృష్ణ, హరీష్, మురళి, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# లంచాలు తీసుకోవడం వంటి దుశ్చర్యలకు దూరంగా ఉండాలి

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్





**వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 04 (నినాదం న్యూస్)** దరణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటంలో తహశీల్దార్లు వేగం పెంచాలని రోజు కు కనీసం 15 దరఖాస్తులు పరిష్కరించి దస్త్రాలు తనకు పంపించాలని ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో తహశీల్దార్లు, ఆర్డీఓ తో ధరణి దరఖాస్తుల పరిష్కారం పై వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది లంచాలు తీసుకోవడం వంటి దుశ్చ ర్యలకు పాల్పడవద్దని ఇలాం టివి తన దృష్టికి వస్తె కఠినంగా చర్యలు ఉంటా యని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారులు వరుసగా ఏ.డి బి. దాడుల్లో పట్టుబడటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలోఏ ఒక్క అధికారి లంచం తీసుకోవడం లేదా ప్రజల ను ఇబ్బంది పెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. దానివల్ల లంచం తీసుకునే ఉద్యోగి జైలు కు వెళ్ళడమే కాకుండా వారి కుటుంబం వీధిన పడుతుందన్నారు. ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో వేగం పెంచాలని పెండింగ్ మ్యూటేశన్, సక్షేశన్, పాస్ బుక్‌లో కరెక్షన్, కోర్టు కేసు సమాచారం వంటి దరఖా స్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరిం చాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు వెబ్ ఎక్స్ మీటింగ్ లో పాల్గొన్నారు.